# పెత్తన్నే వేస్ట్! గైడ్ చూస్కో చాలు

చావలి మణిశాస్త్రి

ఉన్న నాలుగు పుల్లల్లో రెండింటికి మందేలేదు. మిగిలిన రెండింటికి ఏదో వుందిలే అన్నట్టు చివర్నేదో ఉన్నా అదసలు మందో కాదో ఆ దేముడికే ఎరిక పెట్టెనేసి కొట్టగానే 'తుస్సు' మన్నాయే కాని మంట విలవ లేదు.

వంటింటిగూట్లో అగ్గిపెట్టుంటుంది రెండు పుల్లలు పట్టుకురారా తాతా! పక్కనేకూర్చుని ఆడుకుంటున్న మనవడి నుద్దేశించి అన్నాడు సోమసుందరం.

'ఉఁ ఉఁ' చూపైనా ఇటు తిప్పకుండా తల అడ్డంగా తిప్పేడు మనవడు.

'మా తండ్రికాదూ! మడుకులు పట్టేశాయి ఈ ఒక్కసారీ తెచ్చిపెట్టు బాబూ!'

'నేతే నంతుంతే...'

'రేపొద్దున్న బజారెళ్ళినప్పుడు పీకుబిళ్లలు తెచ్చిపెడతాగా! పోయి తెచ్చిపెట్టు నాయనా!'

అప్పీ అబద్దాలే నే తేనుపో!' కసిరి పారేశాడు కుర్రాడు.

'నా బంగారం కదూ! .. ఈ సారి...' ఇంకా వాక్యం పూర్తయినా అవలేదు.

'అమ్మా చూడవే తాతయ్య' అబ్రిబాణం విసిరాడు బుజ్జిగాడు.

అరవకురా నాయనా! మీ అమ్మొంటింట్లో ఉందో వినుక్కుంటుంది. పోపీ తేవద్దులే గాభరాగా మనవణ్ని బతిమాలుకున్నాడు సుందరం.

'అయిందా పీ పని' అన్నట్టు గర్వంగా ఒక్క చూపు విసిరాడు కుర్రగాడిద.

సోమసుందరానికి మహా విసుగు,కోపం వచ్చాయి. ఎవరిమీద!... అదే తెలీదు అతనికీను. కోపం ఎక్కువయితే కొందరికి 'అరికాలిమంట నెత్తికెక్కుతుంది'ట. కర్మ! అలాగా జరగలేదు. ఆ మంటలో నైనా చుట్ట కాల్చుకున్న సుందరం! అయితే ఆయనకే అప్పుడప్పుడు పైకి కనిపించకుండావచ్చేమందుతూ ఉంటుంది. ఓ వ్యక్తయే వరకూ తగ్గదుకూడా మంట తగ్గించుకునే ప్రయత్నాలు చేయడని కాదు. ఎంతయినా మనిషి కదా సుందరం కూడా. శరీరంలో ఆత్మ ఉన్నంతకాలం ఎవరికీ మాత్రం తప్పుతుందా తాపత్రయం! చేతిలోని ఖాళీ అగ్గిపెట్టెని నేలకేసి కొట్టాడు కోపంగా సుందరం. అగ్గిపెట్టె చాలా మంచిది. తిరిగి మీదపడి కొట్టదు. పాపం!

మోకాళ్ళమీద అరచేతులాన్చి ఎలాగో- మెల్లిగా- బలవంతంగా లేచి నిలుచున్నారు. కొంచెం మెడుతూ అడుగులేసుకుంటూ లోపలికెళ్ళి అగ్గిపెట్టె తీసుకుని, ఎలాగో మళ్ళీ కళే బరావ్వేడు. వచ్చి మామిడి చెట్టుకింద బండ మీదికి చేర్చాడు సుందరంగారు. చుట్టముట్టించి గుక్కెడు పొగ పీల్చుకొని మళ్ళీ పుస్తకం విప్పేడు కాలక్షేపానికి పుస్తకం కంటే మంచి కాలక్షేపం మరోటిలేదు. మూడేళ్లయి రిటైరయినప్పటినుంచీ సుందరానికి ఒకటే తీరుబాటు, అప్పటినుంచే ఈ పుస్తకం చదవట అలవాటులో పడ్డాడు సుందరం. అసలు అందులోకి ఎప్పుడు ఎలా దిగాడో అతనికేతెలియదు. ఇంకిప్పుడది ఎంత గట్టి అలవాటు- అదే వ్యసనం అయి కూర్చుందంటే, ఒక్క క్షణంకూడాదాన్ని విడవ లేకుండా ఉన్నాడు నిద్దరవేళ అలామూసి తలకింద పెట్టుకుంటాడంతే. పుస్తకం పైఅయితే కొంచెం పెద్దదే —ఎటొచ్చీ సుందరానికి మళ్ళీ మళ్ళీ చదవాలనిపించే పట్టాలుమాత్రం అక్కడక్కడ అధ్యాయానికి ఏదో లెక్కగామాత్రమేఉన్నాయి ఇంకో తమాషా ... పుస్తకాన్ని వెనకనుంచి పేజీ ముందుకి పేజీలు తిరగేస్తూ చదువుతుంటాడు, ఏలా అయితేనేం- సోమసుందరంగారు పుస్తకం చదువు తున్నాడు. చుట్టకాలుస్తూ మరీ చదువుతున్నాడు. అసలుసంగతిది.

* * *

'మీకేం తెలీదు మీరూరుకోండి నాన్నా! పెద్దా. చిన్నా లక్షమంది వచ్చి పోతుంటారింటికి నా కోసం. ప్రతివాళ్ళముందు మీరే: నా ప్రతి మాటలోనూ మీరే; ప్రతి విషయంలోను మీరే అయితే ఎలా: బాధలేవో నేను పడతాను, నా మానాన్ని నన్నొదిలెయ్యండి చాలు.'

'అదికాదురా అబ్బీ...'

'ఏది అవునో ఏదికాదో నాకు తెలీదూ? చివరికి లోసుదబ్బులు కట్టుకో వలసిన వాడిని నేనా? మీరా? మీరు కల్పించుకోకుండా వుంటే అదేచాలు- మూడేళ్ళయి రైల్వే సర్వీసులో ఉన్న కొడుకు భాస్కరం విసుక్కున్నాడు.

విసుక్కోడూమరి! పదిసార్లు చెప్పాలయ్యె పెవాళ్ళొచ్చేసరికి చుట్టనోట్లో పెట్టుకుని వీధిలో కూర్చోవద్దని ఆమాట ఉనే గ్రహించుకుని వుండాలికాని, ఎంతకని చెప్తాడతను మాత్రం? అయినా మూడేళ్ళ సర్వీసున్న భాస్కరానికి తెలిసినంత ముప్పైఏళ్ళ సర్వీసైన తనకేం తెలుస్తుంది?

* * *

"ఆఫీసన్నాక లక్ష పనులుంటాయి. ఇలాంటి వన్నీకూడా నేనెక్కడ చూసుకోగలనండీ. మీకు జ్ఞాపకం ఉండకపోతే, చెప్పగానే నోట్ చేసుకోవయ్యా అని ఎన్నిలక్షలసార్లుచెప్పాను. సాయంత్రం అయిదయేసరికల్లా ఇల్లు చేరుకు తీరాల్సె. ఇప్పుడు పీళ్ళు నములుకుంటూ వస్తావు"

"అదికాదు సార్...." సంజాయిషీ చెప్పుకోనిస్తేనా! మళ్ళీ విరుచుకుపడ్డాడు ఆఫీసరు.

"చూడండి! నాకు కావలసింది వర్క్— ఎఫిషియన్సీ. "ఐ కేన్ స్టేండ్ ఎనీథింగ్ బట్ నాట్ ఇనెఫిషియన్సీ" మీకూ రాదు. చెప్తే

నేర్చుకోరు. ఎవర్టండీ ఎఫర్ట్. ఆ ఎఫర్టు లేదండీ మీలో. ఇప్పుడీ ఇన్సిడెంట్ మారదండీ. అనవసరంగా ఎంత కాంప్లికేట్ అయిందో సాయంత్రం నలుగురూ వొచ్చి కూర్చున్నాక కేక్ లేదంటే మీరు చెప్తారా సంజాయిషీ. ఊఁ వెళ్ళండి ఏమంటే అదే తీసుకొచ్చి తగలెయ్యండి ఆ బజారునించి. నా ఏడుపేదో నే ఏడుస్తాను కాని"

ముందురోజు ఇల్లు చేరేసరికి రాత్రి తొమ్మిది దాటింది. ఇంటావిడ గోరుచుట్టుతో మూలుగుతోంది. ఆస్పత్రికి తీసుకెళ్ళే దిక్కులేక ఆవిడ ఏడుస్తుంటే ఆఫీసు ఫైళ్ళ మధ్య పడి తనేడుస్తున్నాడు.

ఈ పొద్దున్న ఆస్పత్రినించి వచ్చేసరికి బస్సు వెళ్ళిపోయింది. తిన్నగా ఆఫీసుకొచ్చినా లేదు. కడుపు కరకరలాడుతుంటే కలం నడవడం లేదు.

ఆఫీసరుగారెలాగూ బడా సాహెబే. ఆక ఆఫీసరుగారి ప్యూను అసలు పేరే బడే సాబ్' ఏ తల్లి పెట్టిందో కాని ఆ పేరు సార్థకనాముడిలా ఉన్నాడు

ఎదురుగా ఉన్న హోటలునించి రెండిడ్లీ ఓ టీ చుక్కా తెచ్చి పెట్టరా బాబూ అంటే ఏ మేరా కామ్ నహీ సాబ్' అంటూ అతిపొగరుమోతనంగా పోయేడు వాడు.

మరి ఆఫీసరుగారమ్మాయి పుట్టినదినం కేక్ ఎరేంజ్మెంట్సు తన పనా? ఆఫీసరుకి సబార్డినేటాయె తను! ప్యూను మాత్రం? తనకంటే తక్కువవాడు కాదూ? ఎంతమాట! బడే సాబ్ బడా ఆఫీసరుకి సబార్డినేటు కాని తనలాంటి అణా పరక గుమస్తాగాడికా? ప్యూను ఇచ్చినట్టు సమాధానం తనెలా ఇస్తాడు ఆఫీసరుకి?

* * *

'అఁ...ఎందుకూ? మీరూ ఉన్నారు. ఒక్కనాడా సావిత్రమ్మ మొగుడిలా పెళ్ళాన్నీ పిల్లల్నీ చూసిన పాపాన్ని పోయేరూ? మీ ఇంటికొచ్చి నే బావుకున్నదేమిటి? దరిద్రం తప్పితే? ఇంత కూడూ గుడ్డా పెట్టలేనివాళ్ళు పెళ్ళెందుకు చేసుకున్నారూ అంట? గవర్నమెంటులో ఉండి ఎంతెంత [illegible] చేసుకోవడం లేదు మన కళ్ళెదురుగా అందరూ? ఏమైనా అంటే నీతి సూత్రాలప్పచెప్పడానికి వస్తారు. ఎవడి దగ్గరో నా బాబునా పాటునా నాలుగురాళ్ళు తీసుకునేందుకు మాత్రం తెలివి లేదండీ వొద్దూ? అయినా మిమ్మల్నేం లాభం. నా రాతననుకోవాలి కాని? ఎప్పుడు నా ప్రాణం విసుగెత్తితే అప్పుడే ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను" రాజేశ్వరమ్మ దండకం మొదలెడితే అపరమంటూ ఉండదింక.

'ఆ పెళ్ళి చేసుకున్ననాడే ఆ గుమస్తా వెధవ నాకొద్దని చెప్పలేకపోయావ్?' అని కాని.

'ఎప్పుడో ఎందుకా నుయ్యో గొయ్యో ఇప్పుడే చూసుకో' అనిగాని చెప్పగలిగాడా? అంతజ్ఞానం ఏడిస్తే ఇలా ఉండకపోను తను.

'ఆ మాటా నిజమే అది మాత్రం ఏం సుఖపడింది ఇంటికొచ్చి విసుగొచ్చినప్పుడలా అరుస్తుందికాని. మళ్ళీ అదే సర్దుకుపోతుంది' అనుకొని అపరకాదు—తనే సర్దుకుపోయేడు ఎప్పుడూ. చివరివరకూ రాజేశ్వరిదే ముందడుగయింది. తన కర్మకి తన్నొదిలి తనదారి అది చూసుకుంది. చచ్చి ఏ స్వర్గాన్నుందో కాని. తనుమాత్రం ఈ నరకాన్నొక పట్టాన్ని వదిలించుకోలేకుండా ఉన్నాడు.

* * *

'హెడ్మాష్టారి రూమునించి డస్టరు, సుద్ద ముక్క తెచ్చిపెట్టరా' అన్నా.

'రాముడి దుకాణంనించి బాగా మసాలా వేయించి ఓ కారాకిల్లీ తెమ్మీ' అన్నా


'ఒరే చూడు అలా ఆ పెదరోడ్డంట వెళ్తే ఉప్పుడు ఆ సాయిబు కొట్టువేపోస్తే పోయి షర్టుకి బొత్తాములు కుట్టడం అయిపోతే తెచ్చి పెట్టెయ్యరా' అన్నా గురు సేవ చేసింది చెప్పెయ్యమంది ఉన్న క్లాసులోను తనొక్కడే. మిగతా వాళ్ళు తమకి పట్టనట్టు కూర్చుంటే తను మాత్రం ఎందుకిలా ఠీవిగా కూర్చోలేడు?

'అన్నయ్యా పెద్దవాడుకదా! వాడికలా సమాధానం చెప్తావా?'

'తమ్ముడు నీకంటే రెండేళ్ళు చిన్న! నీకు సిగ్గులేదూ వాడితో దెబ్బలాటేందుకు' అని అమ్మ దెబ్బలాడిన్నాడూ ఇద్దరికీ మధ్యవాడిగా పుట్టినందుకు తనే అణిగి ఉండాల్సొచ్చింది.

* * *

'ఆఫీసంటే అంతపనికాని. రిటైరయిపోయాక మామయ్యగారి కింకేం పని? అంతా తీరుబాటే. చేసి చేసి ఉన్న శరీరం ఆ మాత్రం విశ్రాంతి లేకపోతే ఎలా? ఏమాట కామాట చెప్పొద్దూ? మేమూ ఆయన్నేం బాధ పెట్టం సుమా. పొద్దున్నే ఆ పాలసీసాలు తెచ్చి పడేసి స్నానం ధ్యానం చేసుకునేసరికి ఎనిమిది కొట్టనే కొడుతుంది. కూరల సంచీ తీసుకుని అలా మార్నింగ్ వాక్‌లా బయలుదేరుతారా? ఆ చేత్తోనే అలా పిల్లల్నిద్దర్నీ బడిలో దిగ




పెట్టేస్తారు. మధ్యాహ్నం మరీ తోచదు. ఆ మొక్కలో కలుపుతీయడమనో, ఈ పాదుకి పందిరెయ్యడమనో—ఏదో కాలక్షేపం. పాపం, బుచ్చిగాడికి తాతయ్యలేకపోతే ఒక్కక్షణం గడవదింటిదగ్గర. వాడాడుకుంటే తాతయ్యుండాలి. చదువు తాతయ్యే చెప్పాలి. చివరికి అన్నం పెట్టడంకూడా తాతయ్యే. తాతయ్య తోకాడితేనే నిద్రపోతానంటాడు. ఏదో పాపం, మూర్నెల్లై అలాగే గడిపేస్తున్నారు. అంత కాలానికి ఆయనకి రెస్టు. కోడలు విజయ వక్కింటావిడతో బాతాకానీ కొడుతోంది.

*   *   *

సర్వీసులో ఉన్నప్పుడు సుందరం కేవలం ఓ చిన్న గుమాస్తాయే. ఇప్పుడో? హోదా పెరిగింది. అటు ఆయా పని, ఇటు నౌకరు పని. ఇంకోవేపు ట్యూటరు—ఓహ్! అంతా విశ్రాంతే సోమసుందరానికిప్పుడు.

భేష్! నువ్వు వచ్చావురా తాతానాకు! ఏభయ్యయిదేళ్ళ కళ్ళుచూసిన నేను నేర్చుకో లేకపోయిన పాఠాలన్నీ నాలుగేళ్ళయినా నిండని నువ్వు వంట పట్టించుకున్నావు. దబాయింపు నేర్చుకో తండ్రీ దర్జాగా బతికేస్తావు' అను తిరగేస్తున్న పుస్తకంబుజ్జిగాడికి గుర్తైతే చాలు.



ముడతలు పడ్డ మొహంమీద చిన్నవంకర నవ్వొకటి విరిసింది.

సుందరం పుస్తకంలో చివరి పేజీలు లేవు. తుది తెలియని సుందరం తిరిగి తిరిగి మరీ చూస్తున్నాడు గడచిన కథలోకి.

చివరి కాయితాలు లేవు— రాద్దామంటేరాదు. సబార్డినేటు తాతకుడయ్యె సుందరం మరి!

ఒకతను ఒకేపత్రికకు లెక్కలేనన్ని జోకులుపంపించి విసిగి ఆ పత్రిక సంపాదకునికి ఈ క్రింది విధముగా లేఖవ్రాశాడు. "ఏమండీ! మా జోక్సు మీ పత్రికలో ప్రచురించాలంటే ఏమన్నా లంచము పెట్టాలా?" అనివ్రాశాడు. దానికి సమాధానముగా సంపాదకుడు అతనికి మీరు మాకు జోక్సుపంపకుండా వుండాలంటే మీకెంతఇవ్వాలో తెలియజేస్తే సంతోషిస్తానండీ!!

—ఎ.డి.వి. వేణుగోపాలరాజు.


With best compliments from :

Phohes:- Off : 12
Res : 93

K. Janaki Ramayya & Brother

GENERAL MERCHANTS

Amadalavalasa-532185.

With best compliments from :-

Potnuru latchanna Sons.,

Kirana Merchants & Commission Agents

Narasannapeta.

TILARU R. S.    Srikakulam Dist.